క్రీడా నైపుణ్యం ప్రదర్శిస్తేనే గుర్తింపు

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అనిల్‌రెడ్డి

పూడూరు, మే 24 : క్రీడాకారులు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి గుర్తింపు పొందాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.అనిల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మన్నెగూడలో చన్గోముల్ రహీస్ ఖాన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండో బహుమతి రూ.25వేలు అందజేయనున్నట్లు తెలిపారు. యువకులు చదువుతో పాటు క్రీడలో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో యువకులు ఆటలాడేందుకు క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం 30 టీమ్‌లు పాల్గొనడం సంతోషమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, వినోద్, జావిద్, యు.బుచ్చన్న, దయాగౌడ్, ఎల్.సత్యనారాయణ, కె.ప్రవీన్, ఇబ్రహీం, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీ, కానిస్టేబుల్‌కు జ్యుడీషియల్ కస్టడీ

- కేసును కొట్టేసేందుకు రూ.10 వేలు డిమాండ్
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 24 (నమస్తే తెలంగాణ) : లంచం డిమాండ్ చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఏపీపీ,కోర్టు కానిస్టేబుల్‌కు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న గోగులోత్ అశోక్ శివరామ్ నాయక్‌తోపాటు కానిస్టేబుల్ నిమ్మ సంజయ్‌ను శనివారం నాంపల్లిలోని ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపర్చారు. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఏపీపీగా అశోక్ శివరామ్, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ తరపున కోర్టు కానిస్టేబుల్‌గా సంజయ్ విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా సీసీనెం.172 ఆఫ్ 2019 సెక్షన్ 420 కింద కామారెడ్డి టౌన్ పోలీసులు ఆందోళ్ల బంగారిపై కేసు నమోదు చేసి చార్జీషీట్‌ను కోర్టుకు సమర్పించారు. 2019నుంచి ఈ కేసు కోర్టులో పెండింగ్‌లో ఉన్నదని, సదరు కేసును త్వరితగతిన విచారణ పూర్తి చేసి కేసును కొట్టివేసేందుకు ఏపీపీ, కానిస్టేబుల్ రూ.15వేలు డిమాండ్ చేసి రూ.10వేలకు కుదించినట్టు తెలిపారు. మ్యాగ్‌మా ఇన్సూరెన్స్ కంపెనీలో ఏజెంట్‌గా పనిచేస్తున్న సమయంలో తనపై 2018లో ఫోర్జరీ చేసినట్టు సెక్షన్ 420 కింద కామారెడ్డి టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారని బంగారి ఫిర్యాదులో పేర్కొన్నాడు. మే 13న కామారెడ్డి కోర్టుకు హాజరయ్యేందుకు వెళ్లగాశిక్షపడకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని ఏపీపీతోపాటు కోర్టు కానిస్టేబుల్ డిమాండ్ చేసినట్టు తెలిపాడు. 2019 నుంచి కేవలం ఒకేఒక్క సాక్షిని మాత్రమే కోర్టు విచారించిందని, భారత్ గ్యాస్ కంపెనీలో కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నానని వారిని వేడుకున్నానని పేర్కొన్నాడు. తన అంత డబ్బులు ఇవ్వలేనని ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్టు బంగారి తెలిపాడు. నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నిజామాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు నిందితులిద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు.

బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

చేవెళ్ల రూరల్, మే 24 : డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద ఏకంగా ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మెయింటనెన్స్ కింద నెలకు రూ.600 ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు.. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లల్లో ఉన్న ప్రతి ఇంటికి సంబంధించిన వ్యక్తులు నిర్వహణ కింద నెలకు రూ.600 ఇవ్వాలని, అక్కడ ఏకంగా ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేసి బెదిరింపులకు పాల్పడుతున్న ఖురేషి అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ యోగేశ్ ఫిర్యాదు చేశాడు. దీంతో సీఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గౌరవం పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలి

- పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప
- ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ

పరిగి : మాజీ సైనికులను సన్మానిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప

పరిగి, మే 24 : దేశం, సమాజం, తోటి వ్యక్తులపై గౌరవం పెంపొందించేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప సూచించారు. పరిగిలో అయిదు రోజులపాటు మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ప్రైమరీ స్కూల్ టీచర్స్ శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి మాజీ సైనికులను సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. దేశం కోసం అమరులైన వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. దేశ రక్షణలో భాగంగా ఆర్మీలో చేరేలా ప్రోత్సహించాలన్నారు. లింగ సమానత్వం, అందరికీ ఉచిత నిర్బంధ విద్య, పొక్సో తదితర చట్టాలను వివరించారు. అంతకుముందు జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిగిలో 300 మందికి సరిపడే ఒక రిసోర్స్ సెంటర్‌ను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు సిద్ధాంతి పార్థసారథి, మండల విద్యాధికారి గోపాల్, స్టేట్ రిసోర్స్‌పర్సన్ చిన్ని కృష్ణ, మండల రిసోర్స్‌పర్సన్లు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యను అందించాలి

కులకచర్ల : విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్, చౌడాపూర్ ఎంఈవో రాచంద్రయ్య అన్నారు. కులకచర్ల, చౌడాపూర్ మండల కేంద్రాల్లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చదవడం, రాయడం, గుర్తించడంతో పాటు వారికి అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన చేసేందుకే ఈ శిక్షణ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన శిక్షణలో ఉపాధ్యాయులకు శిక్షణ అందించిన ఆర్పీలను సన్మానించారు. చౌడాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో, కులకచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శిక్షణా తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. కులకచర్లలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఎంఈవో అబీబ్‌హైమద్, ఆర్పీలను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

మర్పల్లి : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో అంజిలయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన ఉంటుందని, ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులను చేర్పించేలా ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్ : విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోధించే దిశగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 5 రోజుల పాటు ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు ఎంఈవో రాంరెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శిక్షణలో సూచించిన అంశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. శిక్షణకు 120 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారని తెలిపారు.

సామర్థ్యాలను పెంపొందించాలి

ధారూరు : విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ ముగిసింది. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు చక్కగా బోధించాలన్నారు. పిల్లల ప్రగతి నమోదు, కనీస అభ్యసన, తల్లిదండ్రులతో సమావేశం తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆర్పీలు పాల్గొన్నారు.

పాఠ్యాంశాలపై శిక్షణ

నవాబుపేట : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల నుంచి టీచర్లకు ఇస్తున్న శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కోర్సు ఇన్చార్జి, ఎంఈవో అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరంలో పాఠ్యాంశాలకు సంబంధించి పలు అంశాలపై శిక్షణ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

అర్థమయ్యేలా బోధించాలి

బొంరాస్‌పేట : దుద్యాల మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు ఐదు రోజుల నుంచి ఇస్తున్న శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈవో విజయ రామారావు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ బాలాజీ ఉపాధ్యాయులకు పలు అంశాలను సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్, ఎమ్మార్పీలు శంకరయ్య, వెంకటయ్య, సంపత్, తేజస్విని, అర్షియా సుల్తానా, అస్మాబేగం, సీఆర్పీ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల : శిక్షణ ఇచ్చిన ఆర్పీలను, ఎంఈవోను సన్మానించిన పీఆర్టీయూ నాయకులు

ధారూరు : శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్స్‌ను అందజేసిన ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి

సజావుగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

వికారాబాద్, మే 24 : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు శనివారం సజావుగా జరిగాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 3,050 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 2887 మంది రాశారు. 160 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 264 మందికి 250 మంది రాశారు. 14 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 3,314 మంది విద్యార్థులకు 3137 మంది పరీక్ష రాశారు. 174 మంది గైర్హాజరయ్యారని ఇంటర్ నోడల్ అధికారి తెలిపారు. ఇంటర్ రెండో సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 953 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 895 మంది పరీక్షలు రాశారు. 58 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 80 మంది రాయాల్సి ఉండగా 77 మంది రాశారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 1,033 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 972 మంది రాశారు. మిగిలిన 61 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఇంటర్ నోడల్ అధికారి వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గురుకులాల మూసివేత నిర్ణయం అన్యాయం

యాలాల్, మే 24: ఎస్సీ గురుకులాల మూసివేత దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం అన్యాయమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరనే సాకుతో మూసివేస్తే, పేద విద్యార్థులు నాణ్యమైన ఉన్నత విద్యను కోల్పోయే అవకాశం ఉందన్నారు. అడ్మిషన్ల ప్రక్రియలో జాప్యంతోనే జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా నమోదు అవుతున్నదన్నారు. ప్రభుత్వం తీసుకోబోతున్న ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ కేలావత్ లక్ష్మీ భర్త గోపాల్ , వయస్సు 50 సం॥లు, వృత్తి వ్యాపారం, నివాసము ఇం.నెం.8-63, పల్లుట్టతాండ, కిషన్‌నగర్ గ్రామము, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వాస్తవ్యులు స్వాధీనం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్తి షెడ్యూల్ : -గ్రా॥ గుండ్లకుంట, హాజిపల్లి గ్రామ శివారులో గల సర్వే నెం.18/EE లో ప్లాటు నం.17, 128.4 చదరపు గజములు కలదు. గ్రా॥ హాజిపల్లి, గుండ్లకుంట, మం॥ ఫరూఖ్‌నగర్, జిల్లా రంగారెడ్డిలో కలదు.

హద్దులు : - తూర్పు : 30'.00" ఫీట్ల వెడల్పు రోడ్డు, **పడమర :** 25'.00" ఫీట్ల వెడల్పు రోడ్డు, **ఉత్తరము:** ప్లాటు నెం.16, **దక్షిణము:** ప్లాటు నం.18

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ అక్బోజ్ అలీ తండ్రి సాబేర్ అలీ, వయస్సు 34 సం॥లు, వృత్తి వ్యాపారము, గ్రామము చౌదరిగూడ, మండలం జిల్లేడ్ చౌదరిగూడ, జిల్లా రంగారెడ్డి వాస్తవ్యులు స్వాధీనం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్తి షెడ్యూల్ : - గ్రా॥ చౌదరిగౌడ, మం॥ జిల్లేడ్ చౌదరిగూడ, జిల్లా రంగారెడ్డిలో గల సర్వే నెం.143 & 143/ఆ Green Park Colony లో ప్లాటు నం.24 & 25 యొక్క ప్లాట్లు వైశాల్యం 180.00చదరపు గజముల ప్లాటు కలదు.

హద్దులు : - ఉత్తరము : ఇతరుల భూమి, **దక్షిణము:** 33'.0" వెడల్పు రోడ్డు, **తూర్పు :** ప్లాటు నెం. 21 to 23, **దక్షిణము:** 33'-0" వెడల్పు రోడ్డు.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LEASE REQUIRED

★సంవత్సరం లీజుకు 10 Acres to 15 Acres భూమి కావాలి. కొత్తూరు, షాద్‌నగర్, తిమ్మాపూర్ పరిసర ప్రాంతాలవారు 15 సంవత్సరాలు సంప్రదించండి: 9182757179
NT-342957

CHANGE OF NAME

★I, NEMURAGOMULA BHASKAR, S/o. N.Yadaiah, R/o. H.No. 1-11, Bandaravirala (V), Abdullapurmet (M), R.R. Dist., T.G. My Son Name originally called as NEMURAGOMULA CHAHIT, S/o. Nemuragomula Bhaskar as per Birth Certificate & Aadhar Card, have Changed My Son Name as NAMURAGOMULA NARENDRANATH, S/o. Nemuragomula Bhaskar.
NT-Jella

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మండల పరిధిలోని కందనెల్లికి చెందిన టోపోజి హనీశ్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన ఆలిండియా సైనిక్ స్కూల్ పరీక్షలు నాలుగో ర్యాంకు సాధించడంతో శనివారం కేంద్ర మంత్రి కిశన్ రెడ్డి ఆ విద్యార్థిని అభినందించారు. - పెద్దేముల్, మే 24

కరోనాపై జాగ్రత్త వహించాలి

నవాబుసేట పీహెచ్‌సీ అధికారి రోహిత్

నవాబుపేట, మే 24 : గతంలో కరోనా వచ్చిన సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నామో ఇప్పుడు ముందస్తుగా అలాంటివి తీసుకోవాలని నవాబుసేట పీహెచ్‌సీ అధికారి రోహిత్ మిరియాల పేర్కొన్నారు. గ్రా మాల్లో చౌరస్తాలు, షాపులు, బస్సుల్లో ప్రయాణం తదితర సమయాల్లో శానిటైజర్, సబ్బు తదితర వాటితో పరిశుభ్రత పాటించాలన్నారు. హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా మాస్క్ ధరించాలన్నారు. కరోనాకు వ్యాక్సిన్ ఉందని అజాగ్రత్తగా ఉండడం సరైన పద్ధతి కాదన్నారు. ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకుంటూనే.. వాతావరణ మార్పులు, ఇతరత్రా కల్తీ ఆహార పదార్థాలను దూరంగా ఉండాలన్నారు.

తాండూరు : జయజయ నాదాలతో సాగిన తిరంగా ర్యాలీ

శోభాయమానంగా తిరంగా యాత్ర

తాండూరు, మే 24 : భారత పరాక్రమానికి ప్రతీక అయిన ఆపరేషన్ సిందూర్ వీర విజయాన్ని స్మరించుకుంటూ, మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మననం చేసుకుంటూ దేశవ్యాప్తంగా త్రివర్ణ శక్తిని చాటుతూ సాగుతున్న తిరంగా ర్యాలీ తాండూరు పట్టణంలో జయజయ నాదాలతో, విజయ నినాదల నడుమ శోభాయమానంగా జరిగింది. శనివారం పట్టణంలోని నెహ్రూ గంజ్ నుంచి ప్రారంభమైన యాత్ర మర్రిచెట్టు కూడలి, గాంధీ చౌక్, భద్రేశ్వరా చౌక్, శాంతిమహల్ చౌరస్తా మీదుగా ఇందిరా చౌక్ వరకు సాగింది. సైనికుల సేవలు ఎనలేనివి, వారి గౌనవార్థం, సేవలను, త్యాగాలను గుర్తు చేసుకుంటూ దేశం కోసం మనమై సాగే యాత్ర ఈ తిరంగా యాత్ర అని వివిధ పార్టీల నాయకులు అన్నారు.

పరిగిలో..

పరిగి : పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో శనివారం సాయంత్రం పరిగిలో తిరంగా యాత్ర నిర్వహించారు. పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర బహార్‌పేట్, బస్టాండ్ మీదుగా గాంధీచౌక్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, సామాజికవేత్తలు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

ధారూరులో ..

ధారూరు : మండల పరిధిలోని నాగారం నుంచచి నాగసముందర్ వరకు తిరంగా యాత్ర కొనసాగింది. నాగారం, మైలారం, తరిగోపుల, కేరెళ్లి, ధారూరు, అవుసుపల్లి, కుక్కింద, గడ్డమీది గంగారం, నాగసముందర్ గ్రామాల వరకు ఈ యాత్రని ర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు పాండుగౌడ్, రాజూనాయక్, అంజయ్య, వెంకటయ్య, యాదగిరి పాల్గొన్నారు.

పరిగి: తిరంగా యాత్రలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, మాజీ సైనికులు

బంట్వారం ఎస్సైగా విమల

బంట్వారం, మే 24 : బంట్వారం నూతన ఎస్సైగా విమల శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై శ్రీశైలం వికారాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వికారాబాద్‌లో పని చేస్తున్న విమల ఇక్కడికి వచ్చింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు కలిసి ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, నర్సింహారెడ్డి, సిద్ధిరాములు, రమేశ్, ముజీబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులను అవలంబించాలి

రైతులతో శాస్త్రవేత్తలు, అధికారులు

వికారాబాద్, మే 24 : రసాయన మందుల వినియోగం తగ్గించి, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుజాత రైతులకు సూచించారు. శనివారం మోమిన్పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం, తాండూరు వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూసార ఆధారిత ఎరువుల యాజమాన్య పద్ధతులతో సాగు ఖర్చు తగ్గించుకోవాలన్నారు. రసాయన మందులు, ఎరువుల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రసీదులు తీసుకొని భద్రపర్చుకోవాలని రైతులకు సూచించారు. పంట మార్పిడి, మిశ్రమ పంటల సాగు చేస్తే కలిగే ప్రయజనాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, ఏఈవోలు పెంటయ్య, శ్రీనివాసులు, చంద్రిక, శశాంక్, విత్తన, ఎరువుల దుకాణదారులు రాంరెడ్డి, పాండురంగారెడ్డి, గోపాల్ రెడ్డి, సునీల్, రైతులు ఇబ్రహీం, జైపాల్ రెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని యాచారంలో పైపులైన్ నిర్మాణానికి రూ.10లక్షలు, నూరుల్లపూర్‌లో బోరు బావులకు రూ.7 లక్షలు మంజూరు కాగా శనివారం అందుకు సంబంధించి పనులను ఏఎంసీ చైర్మన్ మహేందర్ రెడ్డి ప్రారంభించారు. - బంట్వారం, మే 24

మండల పరిధిలోని సంట్రకుంటతండాలో బోరు మోటరు నుంచి వాటర్ ట్యాంకు వరకు రూ.5లక్షలతో చేపట్టే నూతన పైపులైన్ పనులను శనివారం స్థానిక కార్యదర్శి కిశన్‌తో కలిసి నాయకులు ప్రారంభించారు. - బొంరాస్‌పేట, మే 24

CAUTION NOTICE

The General Public are hereby informed that, our client **A.Nirmala** D/o. A.Thirupati Reddy, R/o. Hyderabad is owner and possessor of agriculture land admeasuring Ac. 9-35 Guntas in Sy.No. 975/ఉ, 975/ఉ॥, 976/ఉ/1 and 976/ఉ॥ situated at **Nandiwanaparthy** Village, Yacharam Mandal, Ranga Reddy District, by virtue of registered gift deed bearing Doc. No. 1465/2023 dated 28-08-2023 executed by the Original title Holder Emani Varalakshmi.

That our client **Varalakshmi and Usha Chandra** are own sisters, whereas E.Varalakshmi and Usha Chandra are US Citizens settled long back in USA. Owing to old age ailments Varalakshmi who is holding lands in Telangana has authorized Usha Chandra to look after the affairs of her lands as such executed a General Power of Attorney without any Consideration. Later she came to know that her sister Usha Chandra by taking undue advantage of the GPA having promised to alienate the properties as such E.Varalakshmi has got cancelled the GPA long back and informed Usha Chandra and thereafter got gifted the same to our client. Therefore the General Public are hereby informed / Cautioned not to entertain Usha Chandra Aramalla who is still using the Cancelled GPA as such any person or persons dealing with the said Usha Chandra from whom the original title holder Emani Varalakshmi has not received any amount nor there is any proof of payment by the said Usha Chandra Aramalla to Emani Varalakshmi as such any claims shall not be entertained and our client has got every right to deal with the property as per her wish. Hence this Caution Notice.

P.SRINATH, Advocate
103, Sunanda Apartment, Opp: T.V.Tower, Malakpet, Hyderabad-500 036,
Cell No. 9391018296.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE – Cum- JUDICIAL MAJISTRATE OF FIRST CLASS, RANGAREDDY DIST., AT: SHADNAGAR

O.S. No. 32 of 2025

Between:
1. **Mrs.Rapaka Venkata Surya Maha Lakshmi alias Katta Lakshmi**
2. **Katta Shashyavee Shreyas**
....Plaintiffs

AND
1. **The Tahsildar,** Nandigama Mandal.
2. **ALL CONCERNED.** ...Defendants

To,
All CONCERNED (D2)

Please take notice that above name plaintiffs have filed the above suit to declare them as Legal Heirs of Late Katta Narsimha Rao, who died intestate on 09-05-